







N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ID.NO:0718450

పాఠంపేరు: కప్పతల్లి పెళ్లి

తరగతి: 7 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 12

## సాధించాల్సిన సామార్థ్యాలు:-

### అ) అవగాహన – ప్రతిస్పందన

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని గేయాన్ని భావయుక్తంగా చదివి, భావాన్ని సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని గేయాన్ని సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం. ఇచ్చిన గేయాన్ని చదివి, నియోజనాలను పూర్తిచేయడం.

### ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత

III.స్వీయరచన: పాఠ్యాంశాన్ని అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: ప్రజల నమ్మకాలపై ఆధారపడ్డ ఏదేని వారి ప్రాంత ఉత్సవం గురించి రాయడానికి ప్రయత్నిస్తారు.

### ఇ) భాషాంశాలు:

V. పదజాలం: అర్థాలను,సొంతవాక్యాలను,పర్యాయ పదాలు,ప్రకృతి-వికృతి,ద్రుతము,త్రికము,ఆమ్రేడితము, పంచమి విభక్తి మొ.న పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం

VI. ప్రాజెక్టు పని: విద్యార్థులు వారి ప్రాంతాలలో జరిగే జాతరల వివరాలు సేకరిస్తారు.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ప్రాచీన కాలం నుండి భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు నిలయం. వాటిలో భాగంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు కప్పలకు పెళ్ళిళ్ళు చేసేవారు. ఆలాచేయడం వలన వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తాడనే నమ్మకాన్ని కలిగి ఉండేవారని తెలియజేస్తూ పూర్వీకుల నమ్మకాలను,వారి ఆచార వ్యవహారాలను విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

అ) ప్రక్రియ : గేయం

* మాత్రా ఛందోబద్ధమై పాడుకోవడానికి అనుకూలంగా ఉండే రచనే గేయం.

ఆ) ఆధారం : బాలబంధు శ్రీ . చావలి బంగారమ్మ గారి కవితలు – ముద్దుకృష్ణగారి కాంచన విపంచి.

ఇ) ప్రత్యేకత : మన భారతీయుల ప్రాచీన నమ్మకాలను,ఆచార వ్యవాహారాలను తెలియచెప్పడం.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. కప్పతల్లి పెళ్లి గేయం భావంతో ,రాగంతో పాడగలగడం.

2. మన సంస్కృతి సంప్రదాయాలపట్ల, ఆచార వ్యవహారాలపట్లఅవగాహనను పెంపొందించుకుంటూ వాటి పట్ల గౌరవాన్ని ప్రదర్శించడం.

3. వర్షాభావాపరిస్థితుల్లో గ్రామాలలోని పరిస్థితులను సొంతమాటల్లో చెప్పగలగడం.

4. భాషాంశాలను, వ్యాకరణాంశాలను చదవగలగడం,రాయగలగడం.

ఉ). పరిశీలనా గ్రంథాలు: శ్రీ.చావలి బంగారమ్మ గారి కవితలు – ముద్దుకృష్ణగారి కాంచన విపంచి. తెలుగు నిఘంటువు, పెద్ద బాలశిక్ష, బాలవ్యాకరణము.

-prepared by N.పార్థ సారధి. S.A (TEL) 9866647047



# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం.<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>పుట్టిన నాటినుండి తన బిడ్డ సర్వతోముఖాభివృద్ధిగా ఎదగాలని కోరుకుంటూ అనునిత్యం బిడ్డను కంటికి రెప్పలా కాపాడుకొనే అమ్మ గొప్పతనాన్ని తెలియజేస్తూ *శీర్షికా ప్రకటనం నల్లబల్లపై గావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*గేయ ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br>**కప్పతల్లి పెళ్లి**<br>గేయం<br>* మాత్రా ఛందోబద్ధమై పాడుకోవడానికి అనుకూలంగా ఉండే రచనే గేయం. | 1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. రైతులు దేనికోసం ఎదురుచూస్తున్నారు?<br>3. వర్షాలు కురవకపోతే ఏమౌతుంది?<br><br>ఇంద్రుడు<br>*వర్షాలకోసం మీ ప్రాంతంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారో తెల్పండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 2వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | **పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>కప్పతల్లి పెళ్లి నేడూ - చూడరే<br>కావిళ్లనీళ్ళోంపినాడు!<br>వరుణదేవుడువంపినాడూ – ఓ చెలీ<br>వాడలన్నీ నింపినాడు!<br><br>గగనతలము నుంచి నేడు – వీవెనలు<br>చెట్లచే వేయించినాడు!<br>స్వర్గాధినాథుడు నేడూ – రథమెక్కి<br>పయనమై పోవుచున్నాడు!<br><br>భత్యాలు లేకనేవాడు –పెళ్ళికి<br>బాజాలు వేయించినాడు<br>బండరాళ్ళ పైని వాడు – చక్రములు<br>బడబడాదొర్లించినాడు! | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని గేయాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ గేయ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | <br>**భావం**<br>నేడు కప్పలకు పెళ్లి జరుగుతోంది. వరుణదేవుడు కడవలతో నీళ్ళను ఒంపినట్లుగా ఉంది, ఊరు,వాడలు వర్షపు నీటితో నిండిపోయాయి.<br>స్వర్గాధిపతి ఇంద్రుడు రథమెక్కి ముందుకు సాగిపోతునాడు. ఆ రథం యొక్క వేగానికి రథచక్రాల నుండి పుట్టిన గాలి చెట్లను కదుపుతోంది. పెళ్ళికి వచ్చిన బంధువులకు విసనకర్రలతో వీచే పాతకాలపు ఆచారంలో భాగంగా ఆ పనిని చెట్లతో చేయిస్తున్నట్లుంది.<br>ఇంద్రుని రథచక్రాలు బండరాళ్లపై నుండి వేగంగా వెళ్ళడం పెళ్ళికి మంగళవాద్యాలు వాయించినట్లుగా ఉంది.(మెరుపులు,ఉరుములు). ఈ మంగళవాయిద్యాలకు ఎలాంటి ధనాన్ని తీసుకోలేదు. | 1. ఈ రోజు ఏమిజరుగుతుంది ?<br>జ) కప్పతల్లి పెళ్లి<br>2. ఊరు,వాడలు దేనితో నిండాయి?<br>జ) వర్షపు నీటితో<br>3. ఉరుములు, మెరుపులను దేనితో పోల్చారు?<br>జ) ఇంద్రుని రథచక్రాలు బండరాళ్ళ పైనుండి వెళుతున్నప్పుడు వచ్చే శబ్ధంతో.<br><br>**అర్థాలు**<br>1.వాడలు = వీధులు<br>2.వీవెన = విసనకర్ర<br>స్వర్గాధినాథుడు =ఇంద్రుడు, సురాధిపతి<br>(సమానార్థక పదాలను వ్రాయండి)<br>ఒళ్ళు = శరీరం, తనువు<br>**ఇంటి పని**<br>1.మీ ప్రాంతంలో జరిగే పెళ్లిళ్లలోని ప్రత్యేకతను రాయుము.?<br>2. ఈ గేయ భాగంలోని పదాలకు అర్థాలు వ్రాయుము? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 3 వ పీరియడ్ | **పాఠ్యాంశ బోధన - చర్చ - వివరణ**<br><br>బాణసంచా వెలితి లేదే – పెళ్ళికి<br>బహుబాగుగా జేసినారే<br>కళ్లుచెదిరే మెరుపులమ్మా –చూడగా<br>వొళ్ళు పరామశమౌనుసుమ్మా!<br><br>కప్పమ్మ పెళ్ళికోయంచూ – మేళములు<br>గొప్పగా తెప్పించినారే!<br>చెప్పా శక్యము కాదు వేరే – బోదురూ<br>కప్పలా మేళములురారే!<br><br>కప్పమ్మ గడప తొక్కినది – శుభమన్న<br>సూచనలు చూరు చెప్పినది!<br>కప్పలెగిరే వానలమ్మా – పొలములో<br>కనకాలేపండుతాయమ్మా! | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br><br>**పాఠ్యాంశ బోధన - చర్చ - వివరణ**<br><br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని గేయాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ గేయ భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | <br><br>ఇంద్రుని రథచక్రాల వేగానికి,ఒత్తిడికి మెరుపులు పుట్టాయి. అవి పెళ్ళిలో కాల్చే బాణసంచావలే ఉన్నాయి. మనసును ఆనందింపజేస్తున్నాయి.<br>మేఘాలు వర్షించగా ఎక్కడెక్కడో ఉన్న కప్పలన్నీ బెకబెక శబ్ధాలుచేస్తుంటే అవి కప్పల పెళ్ళికి వాయించే మంగళ వాయిద్యాల్లా ఉన్నాయి.<br>కప్పతల్లి మాయింటి ముందుకు రాగానే ఇంటిచూరునుండి వాన బొట్లుబొట్లుగా పడుతుంది.ఆ వర్షపు నీటిలో కప్పలు ఆనందంతో నాట్యం చేస్తుంటే ఇక మా పొలంలో బంగారం పండుతుంది అన్న నమ్మకం కలిగింది. | 1.మెరుపులు ఎలా పుట్టాయి?<br>జ) ఇంద్రుని రథచక్రాల వేగానికి,ఒత్తిడికి .<br>2. కప్పలు ఏమని శబ్ధం చేస్తున్నాయి?<br>జ) . కప్పలు బెకబెకమని శబ్ధాలు చేస్తున్నాయి.<br><br>**అర్థాలు**<br>1. చూరు= ఇంటివెనుక అంచు<br>2. కనకం = బంగారం<br>పెళ్లి (సమానార్థక పదాలు వ్రాయండి)<br>* పెళ్లి =వివాహము,పరిణయము<br><br>**ఇంటి పని**<br>1. కప్పలకు పెళ్లి చేస్తే నిజంగా వర్షాలు పడతాయా? మీ అభిప్రాయాన్ని తెల్పండి<br>2.పాఠ్యాంశాన్ని రాగయుక్తంగా, భావయుక్తంగా పాడటం నేర్చుకోండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 3వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | కవయిత్రి పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>* బొమ్మల ఆధారంగా కవి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br>**కవయిత్రి పరిచయం-చదివించుట - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవి గురించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవి గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,చార్టు<br><br>కవయిత్రి పేరు : చావలి బంగారమ్మ<br>కాలం: 1897 – 1970<br>జన్మస్థలం: తూర్పుగోదావరి జిల్లా, మోడెకర్రు<br>రచనలు : కాంచన విపంచి (కవితా సంకలనం)<br>విశేషాలు: ముద్దుకృష్ణ గారి "వైతాళికులు' సంకలనం ద్వారా వీరి కవితలు వెలుగుచూశాయి. వీరి కవిత్వంలో నూతన ఒరవడి,భావవ్యక్తీకరణ ఉంటుంది. | 1. చావలి బంగారమ్మగారి రచనలలోని ప్రత్యేకతను తెల్పండి?<br>జ.)వీరి రచనల్లో నూతన ఒరవడి,భావవ్యక్తీకరణ ఉంటుంది<br>**ఇంటి పని**<br>ఈ పాఠ్యభాగ కవయిత్రి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**ఉక్తలేఖనం**<br> | కప్పతల్లి పెళ్లి – నీళ్ళు – వరుణదేవుడు- స్వర్గాధినాథుడు –బండరాళ్ళు – పరవశము – రథము – బాణసంచా – మేళములు – శక్యము - మొ.వి.<br>**ఇంటి పని**<br>తప్పులుగా రాసిన పదాలను సాధన చేసి మరలా రాయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన<br> | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**<u>సామార్ధ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన</u>**<br>1.పాఠ్యాంశాన్ని ఏమేరకు  అర్థం చేసుకున్నారో, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.గేయం లోని భావాన్ని తెలుసుకోవడంలో , గేయ పఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని కవిత్వాన్ని భావానికి తగినవిధంగా చదివిస్తాను.<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.గేయాన్ని  చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగానాశక్తిని తెలుసుకొంటాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>చేయి చేయి కలిపేద్దాం – ఇంకుడు గుంతలు తవ్వేద్దాం<br>వర్షపు నీటిని నింపేద్దాం – భూగర్భ జలాలను పెంచేద్దాం<br>చెరువులన్నీ నింపేద్దాం  - బంగరు పంటలు పండిద్దాం<br>మొక్కలెన్నో నాటేద్దాం - కరువు కాటకాలను తరిమేద్దాం<br>పకృతిమాతను రక్షిద్దాం  - హాయిగ మనము జీవిద్దాం.<br> | 1.గేయాన్ని రాగయుక్తంగా, పాడుతూ అభినయించండి.<br>2.వర్షం వచ్చేముందు ఆకాశం ఎలా ఉంటుందో చెప్పండి.<br>3.మీరు చూసిన పెళ్ళిలోని ఆచారాలను గురించి మీ సొంతమాటల్లో చెప్పండి.<br><u>గేయంపై ప్రశ్నలు</u><br>1.భూగర్భ జలాలను ఎలా పెంచాలి?<br>............................................<br>2. కరువుకాటకాలు రాకుండా ఉండాలంటే ఏం చేయాలి?<br>.....................................<br>3.మనం దేనిని రక్షించాలి?<br>.....................................................<br>4.ఈ కవిత ఆధారంగా ఒక ప్రశ్నను రాయండి.<br>................................................<br>**<u>ఇంటి పని</u>**<br>వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా నీవు ఎలాంటి సూచనలు చేస్తావో తెల్పుము. |

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | **ఇంటి పని**<br>i) ఇంద్రుని ప్రయాణంలో ప్రకృతిలో వచ్చిన మార్పులను కవయిత్రి ఎలా వర్ణించింది.<br>ii) కప్పల పెళ్ళికి – వానకు గల సంబంధమేమిటో మీ సొంతమాటల్లో రాయండి.<br>iii) కప్పల పెళ్లి వెనుక దాగిఉన్న గ్రామీణుల ఆలోచనను తెలపండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు- సృజనాత్మకత**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.సృజనాత్మకంగా,వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**సృజనాత్మకత అంశం:**<br><br>మా ప్రాంతంలో ప్రజల నమ్మకాలపై పుట్టకొచ్చిన జాతర పోలేరమ్మ జాతర.<br>ప్రతియేటా వర్షాలు పడాలని మా అద్దంకి పట్టణంలో ఈ ఉత్సవాన్ని జరుపుతారు. ఎవరి వంశాచారం ప్రకారం వర్గాల వారీగా అమ్మవారిని వేపాకులతో అలంకరించి వేకువఝామునే ఊరేగింపుగా తీసుకెళ్లి గుడివద్ద మొక్కులు తీర్చి అమ్మవారికి నీటితో అభిషేకం చేస్తారు. చీర సారెలు బహుమతిగా ఇస్తారు. పొంగళ్ళు నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ తంతు వారం రోజులపాటు వైభవంగా నిర్వహించగా అమ్మవారి కరుణవల్ల పడిన వర్షాలతో ఇక్కడి ప్రజలు ఆనందిస్తారు. | **ఇంటి పని**<br>i) కప్పతల్లి పెళ్లి గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి<br>ii) ప్రజల నమ్మకాలపై ఆధారపడ్డ ఏదేని మీ ప్రాంత ఉత్సవం గురించి తెలపండి.<br>iii) కప్పతల్లి పెళ్ళిలో ప్రకృతి పాత్రను కవయిత్రి ఎలా భావించిందో వివరించండి<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 9 వ పీరియడ్ | భాషాంశాలు<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.వాక్యాలలో వ్యతిరేఖార్థక పదాలను గుర్తింపజేసి విడిగా రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు –సొంతవాక్యాలు**<br>1. రాజు రథంపై పయనం అయ్యాడు<br>పయనం = ప్రయాణం<br>నేను సెలవులకు ఊరికి ప్రయాణమయ్యాను<br>**పర్యాయ పదాలు**<br>మంచివారల మాటలు వినాలి<br>వారి పలుకులు బంగారు తునకలు<br>ఉ) మాటలు - పలుకులు<br>గళ్ళలో పాఠంలోని పదాలు గుర్తించి, వాటితో సొంతవాక్యాలు రాయండి.<br>(గళ్ళు క్రింద)<br>**ఉదా:** బాజాలు<br>మా అక్క పెళ్ళికి బాజాలు వాయించారు<br>1.........................................<br>2......................................... | **ఇంటి పని**<br>*పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలు రాయండి.<br>2. మా పొలంలోకనకవర్షం కురిసింది.<br>.................................................<br>3.మీకు శుభం కలుగుగాక.<br>.................................................<br>*కింది వాక్యాలలో సమానార్థక పదాలు గుర్తించండి<br>1.పొలంలో బంగారం పండింది.ఇల్లు కనకంతో నిండింది<br>2.కప్పతల్లి పెళ్ళి జరుగుతుంది.పెద్దలందరూ వివాహానికి వచ్చారు.<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>ప్రకృతి – వికృతి<br>1. ప్రయాణం ( ) అ) అరదము<br>2.రథము ( ) ఆ) తలము<br>3. స్థలము ( ) ఇ) పయనం<br>*కింది వ్యతిరేఖపదాలను పదాలను జతపరచండి.<br>1. శక్యం ( ) అ) నేడు<br>2.శుభం ( ) ఆ) అశక్యం<br>3.నాడు ( ) ఇ) అశుభం |

గళ్ళు:

| | | | | |
|---|---|---|---|---|
| బా | జా | లు | బ | బ |
| శ | శు | భం | హు | డ |
| క్య | క | పె | బా | బ |
| ము | ప్ప | శ్ళి | గు | డా |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు- ద్రుతము – త్రికము**<br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల ప్రాధాన్యతను గుర్తు పెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>1.ద్రుతము అంటే ఏమిటో వివరించి ఖాళీలను సరైన అక్షరాలతో పూరింపజేయిస్తాను<br>2.త్రికములు అంటే ఏమిటో తెలియజేసి త్రిక సంధి పదాలను ఎలా విడదీయాలో ఉదాహరణ పూర్వకంగా వివరిస్తాను.<br>3.వ్యాకరణాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>5.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,బాలవ్యాకరణం<br><br><br>ఉదా : వచ్చెన్, చదివెన్<br>ఆర్యా! మాయందున్ దయచూపుము<br>ఆర్యా! మాయందు దయచూపుము<br>*(పై వాక్యాలలో ద్రుతమును తొలగించినా అర్థం మారలేదు )*<br>**త్రికములు**<br>ఆ ఈ ఏ<br>పై సర్వ నామాలను త్రికములు అంటారు. సంధి పదాలలో విడదీసినప్పుడు పూర్వపదంగా వస్తాయి.<br>ఉదా : అతను ఎచ్చోటైనా జీవించగలడు<br>ఎచ్చోటు= ఏ + చోటు<br>→ (త్రికము) | *అ) కింది వాక్యాలను పరిశీలించండి*<br>*1. బాలచంద్రుడు అభిమన్యునివలెన్ పోరుసలిపెను*<br>*2.మీరు వచ్చినన్ సంతోషించెదను*<br>*3.బాలుని కొట్టినన్ ఏడ్చును*<br>*4. భూమి రాజు చేతన్ పాలించబడెను*<br>*2.పై వాక్యాలలో పొల్లు హల్లును (న్) తొలగించి రాయండి .*<br>1. *బాలచంద్రుడు అభిమన్యునివలె పోరుసలిపెను*<br>2.............................................<br>3.............................................<br>4.............................................<br>*3.క్రింది వాక్యాలను గమనించండి*<br>1. ఇక్కడ వర్షం పడుతుంది.<br>2. ఎక్కడ ఉన్నా మన మాతృభూమిని మరవవద్దు.<br>3.అచ్చోటు నివాసయోగ్యము కాదు<br>4. అక్కడ చలి ఎక్కువుగా వుంది.<br>**4.గీతగీసిన పదాన్ని విడదీయండి.**<br>1.ఇక్కడ =................+..................<br>2. అచ్చోటు =............+..................<br>3. అక్కడ =...............+.................. |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు- ఆమ్రేడితము – పంచమీ విభక్తి**<br><br>పద విజ్ఞానంతోపాటు పద ప్రయోగానికి గల ప్రాధాన్యతను గుర్తు పెట్టుకుని పదాలు,వాటి ప్రయోగాల పట్ల పిల్లలలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ అభ్యాసాలను నిర్వహిస్తాను.<br>1.ఆమ్రేడితము అంటే ఏమిటో వివరించి ఖాళీలను సరైన అక్షరాలతో పూరింపజేయిస్తాను<br>2.పంచమీ విభక్తిని ఏ సందర్భాలలో ఉపయోగిస్తారో తెలియజేసి ఉదాహరణ పూర్వకంగా వివరిస్తాను.<br>3.వ్యాకరణాంశాలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>5.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>ఆమ్రేడితము<br>అప్పుడప్పుడు → అప్పుడు + అప్పుడు → ఆమ్రేడితము<br><br>* పై పదాన్ని విడదీసినప్పుడు రెండూ ఒకే పదాలుగా వచ్చాయి. అందులోని పరపదాన్ని 'ఆమ్రేడితం' అంటారు<br><br>పంచమీ విభక్తి<br>వలనన్, కంటెన్,పట్టి - ప్రత్యయాలు<br>★ అపాయం, భయం, పరాజయం, విరామం - సందర్భాలలో ' వలన'<br>ఉదా : వర్షాల వలన కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది<br>★ ఇతరము, పూర్వము, పరము, అన్యము - సందర్భాలలో ' కంటే '<br>ఉదా : శ్రీనాథుని కంటే నన్నయ ముందువాడు. | ఇ) . క్రింది వాక్యాలలో గీతగీసిన పదాలను విడదీసిరాయండి .<br>1. రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి.<br>2. మేము అప్పుడప్పుడు విహారయాత్రకు వెళ్తుంటాం<br>3. విందు భోజనంలో ఏమేమి పదార్థాలు వడ్డించారు<br>4.మా ఊరికి చిట్ట చివర బడి ఉంది.<br>5.ఆ పట్టణం నట్టనడుమ కోనేరు ఉంది.<br>1. అక్కడక్కడ =.............+................<br>2.అప్పుడప్పుడు =...........+...............<br>3. ఏమేమి =................+..............<br>4.చిట్టచివర=................+.............<br>5.పట్టపగలు =..............+...............<br>ఈ) . క్రింది వాక్యాలను గమనించండి<br>2. కృష్ణుడి వలన పాండవులు యుద్ధంలో గెలిచారు<br>3. కరువుకాటకాల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు<br>4. పల్లెటూరి కంటే పట్నంలో కాలుష్యం ఎక్కువ<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – వ్యాకరణాంశాలు- ద్విత్వ,సంయుక్తాక్షరాలు – సంధులు,విభక్తులు**<br>1.ద్విత్వ – సంయుక్తాక్షరాలంటే ఏమిటో పూర్వజ్ఞానంపై ప్రశ్నిస్తాను.<br>2.సంధి పదాలను విడదీయించి అవి ఏ సంధులో గుర్తింపజేయిస్తాను..<br>3.వాక్యాలలో ప్రత్యయాల క్రింద గీతాలు గీయించి అవి ఏ విభక్తులో తెలియజేస్తాను.<br>4.పూర్వజ్ఞానంపై వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధతీసుకొని సింహావలోకనం చేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడానికి ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**ద్విత్వాక్షర –సంయుక్తాక్షర పదాలు**<br>1. ద్విత్వము – ఒక హల్లునకు అదే హల్లు ఒత్తుగా రావడాన్ని ద్విత్వము అంటారు<br>ఉదా: క్క,గ్గచ్చ,ర్ర,ట్ట మొ.వి.<br>కప్ప తల్లి - కావిళ్ల నీళ్ళు<br>2. సంయుక్తం – ఒక హల్లునకు వేరొక హల్లు ఒత్తుగారావడం సంయుక్తం అంటారు<br>*సంధి పదాలు విడదీసి సంధిపేరు రాయుట<br>స్వర్గాధినాధుడు = స్వర్గ+ అధినాధుడు<br>= సవర్ణదీర్ఘసంధి<br>*పదాలను కలిపి రాయుట<br>కప్ప + అమ్మ = కప్పమ్మ<br>*ప్రత్యయాల క్రింద గీతగీసి విభక్తులను గుర్తించుట<br>విద్యను అర్థించువానిని విద్యార్థి అంటారు<br>- ద్వితీయా విభక్తి<br> | **ఇంటి పని**<br>*గేయంలోని ద్విత్వ సంయుక్తాక్షర పదాలను రాయండి.<br>ద్విత్వాక్షర పదాలు / సంయుక్తాక్షరపదాలు<br>1...................... 1........................<br>2...................... 2........................<br>3..................... 3........................<br>*కింది పదాలను విడదీసి సంధిపేరు రాయండి<br>1.పరామశమౌను=..........+...........=.........<br>2.శుభమన్న =..........+...........=.........<br>*కింది పదాలను కలిపి రాయండి<br>1.కప్పలు +ఎగిరే =........................<br>2.పండుతాయి+అమ్మ=.................<br>3.వాడలు+అన్నీ=........................<br>* కింది వాక్యాలలో ప్రత్యయాల కింద గీతగీసి విభక్తులను రాయండి.<br>1. విద్యావంతుడు అందరిచే పూజింపబడతాడు.<br>2. విద్యార్థులు జ్ఞానం కొరకు యాత్ర చేశారు<br>3. ఓయీ! మునీశ్వరా! ఇటురమ్ము |

# 8 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 11 వ పీరియడ్ | ప్రాజెక్ట్ వర్క్ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>సామార్థ్యాల సాధన – ప్రాజెక్ట్ వర్క్<br>1. ప్రాజెక్ట్ వర్క్ కోసం తరగతి జట్లను సిద్ధం చేస్తాను.<br>2.గత ప్రాజెక్ట్ వర్క్ లో గల లోపాలు మరలా పునరావృతం కాకుండా తగు సూచనలు చేస్తాను.<br>3.ప్రాజెక్ట్ అంశాలు కు సంబంధించినా విశ్లేషణ చేస్తాను.<br>4.జాతర అంటే ఏమిటో పరిచయం చేస్తాను.<br>5.ప్రాజెక్ట్ వర్క్ కి సంబంధించిన అంశాలు ఎక్కడెక్కడ లభిస్తాయో సూచిస్తాను.<br>6. గ్రంథాలయ పుస్తకాలు, ఇంటర్నెట్ URL లు తెలియజేస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, చార్టు<br>ప్రాజెక్ట్ వర్క్ నమూనా<br><br>శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారు<br>శింగరకొండ, అద్దంకి, ప్రకాశం జిల్లా<br><br>ప్రతియేటా వైశాఖ శుద్ధ పౌర్ణమికి ఇచ్చట వార్షిక తిరుణాల అంగరంగ వైభవంగా జరుగును..... | **ఇంటి పని:**<br>మీ ప్రాంతంలో జరిగే జాతరలకు సంబంధించిన వివరాలను సేకరించి ప్రదర్శించండి.<br>(మూడవ నిర్మాణాత్మక మూల్యాంకనం)<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 |

# ౨ వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | చమత్కార పద్యం & నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**సామార్ధ్యాల సాధన – చమత్కార పద్యం**<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>4. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>5. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను. | నల్లబల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br>**చమత్కార పద్యం**<br>మామిడేలపూచు మండు వేసంగిని<br>బాలుడేల పోవు పసుల వెంట<br>రాజు సేన నేల రహిజేర్చు చుండును!<br>మూటనొక్క మాట ముద్దు కృష్ణ!<br>(పై మూడు ప్రశ్నలకు సమాధానం ఒక్కటే 'కాయడం')<br>భావం : మామిడి పూసేది కాయడానికే. బాలుడు పశువుల వెంట పోవడం కాయడానికే. సేనకూడా ప్రజలను కాయడానికే. (కాపాడడానికే)<br>**చదవండి – ఆలోచించండి 'పాలిథిన్ భూతం ' కూడా నిర్వహించవలెను. | 1. మామిడిచెట్టు వేసవిలోనే ఎందుకు పూతపూస్తుంది?<br>2.బాలుడు పశువుల వెంట ఎందుకు పోతాడు?<br>3. రాజు సేనను ఎందుకు పెంచుతాడు?<br> |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| **** | నేనివి చేయగలనా? | <u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u><br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం, విద్యార్థుల ప్రగతి నమోదు పుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

*** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.*

*** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.*




*(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)*

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి.

– అక్షరార్చన.కామ్